క్లుప్తంగా

పోలీస్‌స్టేషన్ తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ చైతన్య

నందలూరు(రాజంపేట) : నందలూరు పోలీస్ స్టేషన్‌ను సోమవారం రాజంపేట డీఎస్పీ వీఎన్‌కే చైతన్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డులు పరిశీలించారు. ముందుగా స్టేషన్‌లోని పరిసరాలను, ఖైదీల గదిని, సీసీ కెమెరాల పనితీరును తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ (నవీకరణ) చేయాలని సూచించారు. స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం చేయాలన్నారు. అనంతరం పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో రాజంపేట రూరల్ సీఐ మంజునాథ రెడ్డి, స్థానిక ఎస్‌ఐ అబ్దుల్ జహీర్, పోలీసులు దర్బార్ బాషా, శ్రీను, రామకృష్ణ, మేరీలు పాల్గొన్నారు.

అర్జీలను పరిష్కరించండి



స్పందనలో పాల్గొన్న సాయికిషోర్‌రెడ్డి

ఓబులవారిపల్లె : రైతుల సమస్యలు పరిష్కరించాలని ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి తహసీల్దార్ పుల్లారెడ్డిని కోరారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో సాయికిషోర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాపిరెడ్డిపల్లి గ్రామానికి రోడ్డుకు సంబంధించిన సమస్యను పరిష్కరించాలని, ఆన్‌లైన్‌లు, భూముల సర్వేలు వెంటనే నిర్వహించాలని కోరారు. భూముల సర్వేకు రైతులు పలుమార్లు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని, కావున రైతుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సింగల్ విండో మాజీ అధ్యక్షులు టంగుటూరు కృష్ణారెడ్డి, మండల కో-ఆప్షన్ మెంబర్ షేక్ మౌలానా, సర్పంచ్ జరుగు నారాయణ రెడ్డి, దళిత నాయకులు జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి కుబేర్‌పై ప్రచారం

నందలూరు(రాజంపేట) : ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రగతి కుబేర్ (444రోజులు) అనే కార్యక్రమంపై సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. నందలూరు బ్రాంచి ఫీల్డ్ ఆఫీసర్ జి.జహ్నవిధర్ ఖాతాదారులును కలుసుకొని ప్రత్యేక డిపాజిట్ పథకం గురించి వివరించారు. నందలూరు, నాగిరెడ్డిపల్లె, టంగుటూరు, లేబాక, పొత్తపి, నీలిపల్లె, పాటూరు తదితర మారుమూల గ్రామాలకు వెళ్లి బ్యాంకు సిబ్బంది ఖాతాదారులను చైతన్యపరుస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల డిపాజిట్లకు వడ్డీ రేట్లు, సూపర్ సీనియర్ సిటిజన్స్ వడ్డీ రేట్లు లాభాదాయకంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పి.శ్రీరాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రిస్టియన్ విభాగం జాయింట్ సెక్రటరీగా పి.వెంకటేశ్



రాజంపేట : వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ విభాగం జాయింట్ సెక్రటరీగా పల్లపు వెంకటేశ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేసి, గెలుపుకోసం పనిచేస్తామన్నారు. అలానే పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆశయాలను తూచ తప్పక పాటిస్తానని చెప్పారు. తుది వరకు వైఎస్సార్‌సీపీ వెంటే ఉంటానని పేర్కొన్నారు. ఈ పదవికి సహకరించిన ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జెడ్పీచైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి కృతజ్ఞతలను తెలియజేశారు.

నివాళి

రామాపురం : మండలంలోని నల్లగుట్టపల్లె గ్రామం పాతపల్లికి చెందిన సూరం అమన్యమ్మ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి ఆమె మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట సింగల్ విండో అధ్యక్షుడు పెద్దిరెడ్డి, సర్పంచ్ నాగభూషన్‌రెడ్డి, కనపర్తి చెన్నారెడ్డి, సూరం వెకంటసుబ్బారెడ్డి, రమణ, ఫీల్డ్ అసిస్టెంట్ రఘునాథ తదితరులు పాల్గొన్నారు.

విఘ్నేశుడికి రుద్రాభిషేకం

రాయచోటి టౌన్ : శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో వెలసిన శ్రీ విఘ్నేశ్వరుడికి రుద్రాభిషేకం నిర్వహించారు. సోమవారం స్వామి వారికి ఆలయ పాలకమండలి అధ్యక్షురాలు పోలంరెడ్డి విజయ, ఆలయ ఈఓ డివి రమణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పోలంరెడ్డి దశరథరామిరెడ్డిల ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు మల్లికార్జున స్వామి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం స్వామి వారిని పూలు, ఆభరణాలు, పట్టువస్త్రాలతో అలంకరించారు. భక్తులకు ప్రసాదాలు పంచిపెట్టారు.

శివాలయంలో పూజలు

రైల్వేకోడూరు అర్బన్ : పట్టణంలోని భుజంగేశ్వర ఆలయంలో సోమవారం శివునికి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయాన్నే రుద్రాభిషేకం నిర్వహించి అలంకరణ నిర్వహించారు.

అన్ని చెరువులను నీటితో నింపుతాం

- పెనగలూరు మండలానికి సోమశిల జలాలు
- నిధులు కేటాయించిన ప్రభుత్వం
- హర్షం వ్యక్తం చేసిన ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు



మాట్లాడుతున్న ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు



శ్మశానవాటికకు స్థలాన్ని పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు

పెనగలూరు (ఓబులవారిపల్లె) : పెనగలూరు మండలానికి సోమశిల బ్యాక్ వాటర్ ద్వారా సాగు, తాగు నీటిని అందించడానికి ప్రభుత్వం నిధులు కూడా విడుదల చేసిందని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు తెలియజేశారు. జీఓ నెంబరు.524 విడుదల చేస్తూ రూ. 215 కోట్లు నిధులను పెనగలూరు, చిట్వేలి మండలాలకు ఈ నిధులను వినియోగిస్తామన్నారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయడం పట్ల కొరముట్ల హర్షం వ్యక్తం చేశారు. పెనగలూరు మండలంలోని అన్ని చెరువులను నింపి అన్ని గ్రామాలకు తాగునీరు అందించే విధంగా ప్రణాళికలు రూపొందించామన్నారు. బ్యాక్‌వాటర్ పెనగలూరు మండలానికి అందిస్తే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందన్నారు. త్వరలోనే టెండర్లను పిలుస్తామన్నారు.

తిరుమలరాజుపేట శ్మశానానికి స్థలం ఇస్తాం

మండల పరిధిలోని తిరుమలరాజుపేట స్మశానానికి స్థలం కొనుగోలు చేసి అయినా ఇస్తామని ప్రభుత్వ విప్ కొరముట్ల తెలిపారు. చెయ్యేరు నది వద్ద ఉన్న స్థలాన్ని శ్మశానానికి పరిశీలించామన్నారు. అలాగే 130 మందికి పక్కా గృహాలకు స్థలాలు కావాలని, గ్రామస్తులు అడుగగా ఇప్పటికే హౌసింగ్ డీఈకి లిస్టు పంపించామని, ప్రతి ఒక్కరికీ ఇంటిస్థలాలు ఇచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముందుంటారని పేర్కొన్నారు. అలాగే పాఠశాలకు ఆటస్థలం కూడా పరిశీలించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధర్ రావు, టూరిజం జిల్లా డైరెక్టర్ సుధాకర్ రాజు, సిద్దవరం వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు రామ్మోహన్ రెడ్డి, ముదిరాజ్ సంఘం నాయకుడు మల్లికార్జున, తిరుమలరాజుపేట యువ నాయకులు పాల్గొన్నారు.

పేదలకు కంటి వెలుగు అందించడం హర్షనీయం

ఓబులవారిపల్లె : పేదలకు కంటి వెలుగు అందించడం హర్షనీయమనని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం ముక్కావారిపల్లె టీటీడీ కల్యాణ మండపంలో కీ.శే. మల్లు వెంకటసుబ్బారెడ్డి జ్ఞాపకార్థం ప్రీమియం హోండా మేజేజింగ్ డైరెక్టర్ మల్లు ప్రసాద్‌రెడ్డి, శంకర నేత్రాలయం చెన్నై వారి అధ్వర్యంలో ఉచిత కంటి శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రస్తుతం షుగర్, బీపీ వ్యాధుల కారణంగా అధిక సంఖ్యలో కంటికి సంబంధించిన వ్యాధులు వస్తున్నాయన్నారు. కంటి ఆపరేషన్లకు పేదలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అటువంటి వారికి చికిత్సతోపాటు ఆపరేషన్లు చేయించడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష ద్వార గ్రామీన ప్రాంత పేదలకు ఇంటి వద్దకే కార్పొరేట్ వైద్యం అందిస్తున్నారన్నారు. అంతే కాకకుండా విద్య, వైద్యానికి పెద్ద పీటవేశారన్నారు. అనంతరం మల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు సలహా మేరకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిచామన్నారు. నియోజవర్గంలోని దాదాపు 780 మందికి పరీక్షలు, 160 మందికి శస్త్రచికిత్సలు ఉచితంగా చేయించామని తెలిపారు. ఉచిత వైద్య శిబిరానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్‌రెడ్డి మాట్లాడుతూ పేదలు ఇలాంటి వైద్య శిబిరాలను వినియోగించుకోవాలన్నారు. సీఎం వైఎస్ జగన్ పేదల పక్షపాతి అని తెలియజేశారు. పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పరిధి మరింత పెంచడం హర్షించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో శంకర నేత్రాలయ వైద్యులు గజేంద్ర, సీనియర్ నాయకులు ముక్కా మధుసూదన్‌రెడ్డి, ఓజీ శ్రీనివాసులరెడ్డి, పీఎస్ రామసుబ్బారెడ్డి, నారాయణరెడ్డి, మల్లికార్జునరెడ్డి, మల్లు సుబ్బారెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ జి.సుధాకర్‌రాజు, మాజీ సర్పంచ్‌లు సుబ్రమణ్యంరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రామకృష్ణయ్య, ఎంపీటీసీ అమృతాల విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణను అడ్డుకోండి

చిట్వేలి : ఆక్రమణదారులపై చర్యలు తీసుకొని భూ ఆక్రమణను అడ్డుకోవాలని ఈడిగపల్లి గ్రామస్తులు తహసీల్దార్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం డిప్యూటీ తహసీల్దార్ సునీతకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మాలేమార్పురం రెవెన్యూ గ్రామ పొలంలో సర్వే నెంబరు – 1697, 1609/9ఏలలో సుమారు 15 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, దీనిని 50 సంవత్సరాలుగా గ్రామస్తులు పశువుల మేతకు, గ్రామ అవసరాలకు వాడుకుంటున్నారన్నారు. ఈ భూమిని పెనగలూరు మండలం అప్పారాజుపేటకు చెందిన కొల్లపనేని నరసయ్య నాయుడు ఆక్రమించి 10 ఎకరాలలో మామిడి మొక్కలు నాటుతున్నాడని, తాము అభ్యంతరం చెప్పగా తమపై దౌర్జన్యం చేస్తున్నాడని గ్రామస్తులు ఆరోపించారు. రెవెన్యూ అధికారులు ఆక్రమణదారులపై చర్యలు తీసుకొని ఆక్రమణను అడ్డుకొని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

నేడు మండలస్థాయి సైన్స్ ఫెయిర్

లక్కిరెడ్డిపల్లె : మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో మంగళవారం (నేడు) మండల స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ కోమటి రెడ్డి శివశంకర్ రెడ్డి తెలిపారు. సైన్స్ ఫెయిర్‌లో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు వారి పాఠశాలలో ప్రథమంగా నిలిచిన సర్టిఫికెట్లతో పాల్గొంటారన్నారు. మండలస్థాయిలో నిలిచిన ఉత్తమ ప్రాజెక్ట్స్‌ను జిల్లాస్థాయికి ఎంపిక చేస్తామని ఆయన తెలిపారు.

అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు



రైస్ మిల్లులను తనిఖీ చేస్తున్న అధికారులు

రాయచోటి టౌన్ : రైస్ మిల్లుల యజమానులు అక్రమార్కులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి టి.రెడ్డెప్ప అన్నారు. సోమవారం పట్టణంలోని పలు రైస్ మిల్లులను ఆకస్మిక తనిఖీ చేశారు. రైస్ మిల్లుల్లో ఉన్న వడ్లు, బియ్యం, నూకలను పరిశీలించారు. ఈ బియ్యంలో ప్రభుత్వ సరఫరా చేసే బియ్యం ఏమైనా ఉన్నాయా అని ఆరా తీశారు. కార్యక్రమంలో విజిలెన్స్ అగ్రికల్చర్ ఆఫీసర్ బాల గంగాధర్‌రెడ్డి, రాయచోటి సీఎస్‌డీటీ కృపావతి, రాయచోటి ఏఎం సీ మదన్‌మోహన్‌రెడ్డి, శివసుబ్రహ్మణ్య, వీఆర్‌ఓలు, ఇతరా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

శాస్త్రీయ ఆలోచనల పెంపులో సైన్స్ ఫెయిర్ తోడ్పాటు



ప్రాజెక్టులను పరిశీలిస్తున్న ప్రధానోపాధ్యాయుడు

సంబేపల్లె : విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించడానికి విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్టుల ప్రదర్శన తోడ్పడుతుందని ప్రధానోపాధ్యాయుడు మడితాటి నరసింహారెడ్డి అన్నారు. సోమవారం ఉదయం సంబేపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్టుల ప్రదర్శన (సైన్స్ ఫెయిర్)లో భాగంగా పాఠశాలలో వివిధ రకాల ప్రాజెక్టుల నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడానికి, సృజనాత్మక ఆలోచనలు పెంపొందించడానికి విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి పోటీతత్వాన్ని పెంపొందించేందుకు ప్రాజెక్టుల ప్రదర్శన దోహదపడుతుందన్నారు. అనంతరం జిల్లా సైన్స్ ఆఫీసర్ మార్ల ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులలో ఉత్తమమైన మూడు ప్రాజెక్టులను మండలస్థాయి విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్టుల ప్రదర్శన పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు ఉమాదేవి, రవిశంకర్, రెడ్డి శేఖర్, రామయ్య, నబీ రసూల్, ఉపాధ్యాయులు విజయ సారథి రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యలపై సానుకూలంగా స్పందించండి

రాయచోటి అర్బన్ : ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్ (ఆర్‌జేయూపీ) రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎల్.రవీంద్రనాథబాబు కోరారు. సోమవారం సాయంత్రం పట్టణంలో ఆర్‌జేయూపీ జిల్లా సర్వసభ్య సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులపై పని ఒత్తిడిని తగ్గించాలంటూ తెలిపారు. కార్యక్రమంలో పలువురు రాష్ట్ర, జిల్లాస్థాయి ఆర్‌జేయూపీ నేతలు పాల్గొన్నారు. అనంతరం జిల్లా నూతన కార్యవర్గం ఎంపిక చేశారు. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా గుడిబండ శ్రీనివాసులు, అధ్యక్షుడుగా సిద్దయ్య, ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా సీఆర్‌వి సుబ్రమణ్యం, పి.నాగరాజు, ఎస్.బాషా, మస్తాన్‌లు, కార్యదర్శులుగా రాచయ్య, కలీం, రామయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎల్.రవీంద్రనాథబాబుతో పాటు పలువురు నేతలు అభినందించారు.

భక్తి పారవశ్యంతో ఆకేపాటి మహాపాదయాత్ర



ఆకేపాటికి స్వాగతం పలుకుతున్న స్థానికులు

రైల్వేకోడూరు అర్బన్ : ఉమ్మడి వైఎస్సార్ జిల్లా జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి చేస్తున్న 21వ తిరుమల మహా పాదయాత్ర సోమవారం కుక్కలదొడ్డి శేషాచలం అడవిలోని అన్నమయ్య కాలిబాటలో వేలాది మంది భక్తుల భక్తి పారవశ్యంతో గోవింద నామాల ధ్వనులతో సాగింది. పాదయాత్రలో విప్ కొరముట్ల శ్రీనివాసులు, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల నానిలు పాల్గొన్నారు. ముందుగా కుక్కలదొడ్డి వద్ద వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి 3000 మంది భక్తులకు అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక భక్తులు, నాయకులు గజమాలతో సత్కరించి పాదయాత్రకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆకేపాటి మాట్లాడుతూ మహిమాన్విత పుణ్యక్షేత్రం, కలియుగ దైవం తిరుమల వెంటేశ్వరస్వామి సన్నిధికి 21వ సారి పాదయాత్ర చేయడం ఆనందంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో రాష్ట్ర ప్రజలు, రైతులు సుఖ, సంతోషాలతో ఉండాలని మొక్కులు తీర్చుకుంటున్నట్లు తెలిపారు. కోడూరు ప్రజలు భక్తుల తిరుమల యాత్రకు సహకరిస్తూ భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ యాత్రను ప్రతి ఏడాది విజయవంతం చేస్తున్నారని తెలిపారు. పాదయాత్రలో వేలాది మంది ఆకేపాటి వెంట నడిచారు. వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

క్షత్రియ సామాజికవర్గం బలోపేతానికి సహకారం



సమావేశంలో పాల్గొన్న కొండూరు శరత్‌కుమార్‌రాజు, నాయకులు

రాజంపేట : క్షత్రియ సామాజికవర్గం బలోపేతానికి తనవంతు సహకారం, కృషిని అందజేస్తానని నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సీనియన్ నేత, క్షత్రియ సామాజికవర్గ రాష్ట్ర నేత కొండూరు శరత్‌కుమార్‌రాజు అన్నారు. సోమవారం శాన్వీ ఇంటర్నేషనల్ స్కూల్ క్యాంపస్‌లో క్షత్రియ పరిచయ వేదిక కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మాట్లాడుతూ క్షత్రియులు ఆర్థికంగా, సామాజిక, రాజకీయంగా ఎదుగుదల కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. క్షత్రియ కుటుంబం ఒక తాటి పైకి వచ్చి భవిష్యత్తు పునాదులను బలంగా నిర్మితం చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో అన్ని పార్టీలు రాష్ట్రంలో అనేక నియోజకవర్గంలో క్షత్రియ సామాజికవర్గంపై దృష్టి సారించాయన్నారు. పరిచయ వేదికకు కడప, నెల్లూరు, రాయచోటి, కోడూరు, రాజంపేట, బెంగళూరు, తమిళనాడు, పుత్తూరు, గూడూరు, అనంతపురం నుంచి క్షత్రియ సామాజికవర్గానికి చెందిన వారు పెద్దఎత్తున తరలివచ్చారన్నారు. సమావేశానికి క్షత్రియ సంఘం నేతలు చేజెర్ల సుబ్రమణ్యం రాజు, కేటీరామరాజు(బెంగళూరు), శ్రీనివాసరాజు, భాస్కర్‌రాజు, డా.బాలరాజు, విశ్వనాథరాజు, చెంగల్‌రాజు, అంజన్‌రాజు, మహిళ ప్రతినిధులు కృష్ణవేణి, రాజేశ్వరి, సుగుణశరత్‌రాజు, నారాయణమ్మ తదితర క్షత్రియ మహిళలు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

వాకర్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఫస్ట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ రవిరాజు నేతృత్వంలో నిర్వహించారు. ఈ శిబిరాన్ని శరత్‌కుమార్‌రాజు ప్రారంభించారు. తిరుపతి నారాయణాద్రి ఆస్పత్రి, వాసన్ ఐ కేర్ ఆస్పత్రికి చెందిన వైద్యులు, వారి సిబ్బంది పరీక్షలు నిర్వహించారు.

కరువుప్రాంత విద్యార్థులకు ఫీజులు రద్దు చేయండి

రాయచోటి అర్బన్ : తీవ్ర కరువు పరిస్థితులు, తుపాను ప్రభావంతో తీవ్రంగా నష్టపోయిన అన్నమయ్యజిల్లా విద్యార్థులకు ప్రభుత్వం అన్నిరకాల ఫీజులను వెంటనే రద్దుచేయాలని ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శివారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం రాయచోటిలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ ఎంతో వెనుకబడిన అన్నమయ్య జిల్లా విద్యార్థులను ప్రభుత్వం అన్నిరకాలుగా ఆదుకోవాలన్నారు. విద్యార్థులకు అన్నిరకాల ఫీజులు రద్దుచేయడంతోపాటు వసతి గృహ విద్యార్థుల సౌకర్యార్థం శాశ్వత భవనాలను నిర్మించి మౌలికవసతులను కల్పించాలన్నారు. ఈనెల 20వ తేదీన జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ధర్నాను విజయవంతం చేయాలంటూ కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ నేతలు కోటేశ్వర రావు, ప్రశాంత్, శశికుమార్, నారాయణ, ఖాదర్‌వలి, మురళి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలకు కేంద్రం పెద్దపీట



కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న సాయిలోకేష్

రాజంపేట టౌన్ : ప్రధాని నరేంద్రమోడీ క్రీడలకు పెద్దపీట వేశారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిలోకేష్ తెలిపారు. పట్టణంలోని బీజేపీ కార్యాలయం ఆవరణలో సోమవారం భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో బీజేపీ ×కేలో నమో×లో భాగంగా పార్లమెంటు స్థాయిలో కబడ్డీ పోటీలను నిర్వహించారు. పోటీలను సాయిలోకేష్ ప్రారంభించి మాట్లాడారు. గత యూపీఏ ప్రభుత్వం క్రీడలకు రూ. 874 కోట్లు మాత్రమే కేటాయించిందని, అయితే ప్రధాని నరేంద్రమోడీ రూ.3400 కోట్లు కేటాయించారన్నారు. క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు వై.సురేష్‌రాజు, ప్రధాన కార్యదర్శి కృష్ణయాదవ్, నాయకులు రామ్‌జగదీష్‌స్వామి, వెంకటరామరాజు, అరిగె రాంప్రసాద్, నరేందర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

వివిధ పంటల సాగుతో బహుళ ప్రయోజనం



ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

చిన్నమండెం : ఏటీఎం మోడల్ ఏ గ్రేడ్ మోడల్ వివిధ పంటలతో పది రోజుల నుంచి 20 సంవత్సరాలు వరకు పంటలు వచ్చే మొక్కలని ఒకే పొలంలో సాగు చేయడం వల్ల బహుళ ప్రయోజనం ఉంటుందని మండల సమాఖ్య అధ్యక్షురాలు రమణమ్మ పేర్కొన్నారు. మండల పరిధిలోని మల్లూరు, చిన్నమండెం, పడమటికోన గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ పొలాలను ఆమె సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేస్తే చేకూరే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో కార్యదర్శి మహేశ్వరి, కోశాధికారి స్వాతి, ఏపీఎం రెడ్డమ్మ, సీసీలు నాగరాజు, రమణ, రెడ్డన్న, మండల పాయింట్ పర్సన్ సుబ్రమణ్యంఆచారి, మండల టీం లీడ్ చందురెడ్డి, మండల మాస్టర్ టైలర్స్ శ్రీనివాసులు, పద్మావతి, మోడల్ మేకర్స్ యూనిట్ ఇన్‌చార్జ్‌లు, ఐసీఆర్‌పీలు, మహిళా సంఘ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఇరుముడి పూజలు

నందలూరు (రాజంపేట) : మండలంలోని 103 మంది మాలధారులు గురుస్వామి బాలాంజనేయులు ఆధ్వర్యంలో మండలదీక్ష చేసి ఇరుముడి కట్టుకొని శబరిమలకు బయలుదేరారు. ఆదివారం ఉదయం ఇరుముడి కట్టడం ప్రారంభించిన గురుస్వామి రాత్రి 11 గంటలకు ముగించి సోమవారం తెల్లవారుజామున రైలులో శబరిమలకు పయనమయ్యారు.

బీసీ కార్పొరేషన్లకు నిధులు విడుదల చేయాలి



కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న బీజేపీ నాయకులు

రాయచోటి టౌన్ : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ కార్పొరేషన్లకు నిధులు విడుదల చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రేపన శివప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించి కలెక్టర్ గిరీషా పీఎస్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్‌చార్జి పోతుగుంట రమేష్ నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బీసీ కమిషన్‌కు ప్రధాన మంత్రి చట్టబద్ధత ఉండగా, రాష్ట్రంలో బీసీ కమిషన్‌కు చట్టబద్ధత లేదని ఆరోపించారు. రాష్ట్రంలో 56 బీసీ కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి వాటికి పదవులు కూడా ఇచ్చారని అయితే వాటికి కావాల్సిన నిధులు మాత్రం ఇవ్వలేదని విమర్శించారు. ఇప్పటికైనా బీసీ కమిషన్‌కు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనందగజపతి రాజు, మదనపల్లె పట్టణ అధ్యక్షుడు జన్మన్ రాజు, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ శ్రీనివాస రాజు, అసెంబ్లీ కో కన్వీనర్ నిర్మల్‌కుమార్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జానం బాలాజీ, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొక్కునేని రాజగోపాల్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్ రాజ, జిల్లా ఆర్‌టీఐ సెల్ కన్వీనర్ మహేష్, నాయకులు రెడ్డిప్రసాద్, బత్తల హరిబాబు, చిన్నప్ప నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అభివృద్ధే ధ్యేయం



ర్యాలీ తీస్తున్న నాయకులు, అధికారులు, విద్యార్థులు

సంబేపల్లె : రాష్ట్రంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం, కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నాయని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, మండల అధ్యక్షురాలు ఆవుల నాగ శ్రీలక్ష్మీలు అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయం, రైతుకుంట పంచాయతీలో ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చిదంబర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు రమేష్ రెడ్డిలతో కలిసి వారు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జనరంజకంగా పరిపాలిస్తూ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నాయన్నారు. సమాజంలోని అన్ని వర్గాల వారికి పథకాలు పారదర్శకంగా అందుతుండడం హర్షనీయమన్నారు. అనంతరం పలు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వాసుదేవరెడ్డి, సర్పంచ్‌లు రామచంద్ర, హసీనా, మండల ఉపాధ్యక్షుడు రవీంద్ర నాయుడు, ఎంపీటీసీలు శ్రీధర్ రెడ్డి, భద్రయ్య, ఎంపీడీఓ నరసింహులు, బీజేపీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

హౌసింగ్ అక్రమార్కులపై చర్యలు తీసుకోండి



మాట్లాడుతున్న సీపీఐ కార్యదర్శి శ్రీనివాసులు

రాయచోటి అర్బన్ : రాయచోటి హౌసింగ్ శాఖలో చోటుచేసుకున్న అవినీతి, అక్రమాలపై ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీపీఐ రాయచోటి కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని ఏజీ గార్డెన్‌లో 2006లో ప్రభుత్వం పక్కాగృహాల మంజూరు చేసిందన్నారు. అప్పట్లో అక్కడ వర్క్ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేసిన హరిప్రసాద్ చేతివాటం ప్రదర్శించి లబ్ధిదారుల నుంచి లక్షల రూపాయాలు అక్రమంగా వసూలు చేశారంటూ ఆరోపించారు. చిత్తూరు – మదనపల్లె రోడ్డులోని కాలనీ విషయంలో కూడా ఇదే పద్ధతితో లక్షలు సొమ్ము చేసుకున్నారన్నారు. సదరు సొమ్ములో తన పైఅధికారులకు సైతం వాటాలు ఇచ్చాడన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అవినీతిని పాల్పడిన వర్క్ ఇన్స్‌పెక్టర్‌ను వెంటనే విధుల నుంచి తొలగించాలన్నారు. ఇదే సమయంలో అతని అవినీతిలో భాగస్వామ్యులైన ఉన్నతాధికారులపై కూడా విచారణ జరిపించి క్రిమినల్ కేసులు నమోదు చేసి ప్రజాధనాన్ని రికరవరీ చేయాలన్నారు. సమావేశంలో సీపీఐ పట్టణ నేతలు నరసింహులు, నాగరాజు, హరిబాబులు పాల్గొన్నారు.

బంజరు భూముల వివరాలివ్వండి

సిద్దవటం : మండలంలోని బంజరు భూముల వివరాలివ్వాలని ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక సిద్దవటం మండల అధ్యక్షుడు బత్తల శివకుమార్ తహసీల్దారు లక్ష్మీదేవిని సమాచార హక్కు చట్టం ద్వారా కోరారు. ఈ సందర్భంగా సిద్దవటంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సిద్దవటం మండలంలోని కడపాయపల్లి హరిజనవాడ వద్ద 125 ఎకరాలు డీకేటీ భూమి ఉండగా, ఖాజీపల్లి సర్వే నెంబర్ 440లో దాదాపు 200 ఎకరాలు, లింగంపల్లిలో దాదాపు 65 ఎకరాలు డీకేటీ భూమి ఉందన్నారు. మండలంలోని పెన్నానది ఒడ్డున వ్యవసాయ యోగ్యత కలిగిన పోరంబోకు భూములు భూస్వాముల ఆధీనంలో ఉన్నాయన్నారు. ఆయా వివరాలు సమాచార హక్కు చట్ట ప్రకారం జారీ చేయవలసినదిగా కోరామన్నారు.

నదీ పరివాహక ప్రాంతాల్లో అగ్రవర్ణాలకు చెందిన వారు ఆక్రమించుకుని సాగు చేసుకుంటున్నారని చెప్పారు. బంజరు భూమిని పొందే హక్కు దళితులకు మాత్రమే ఉందన్నారు. అలాంటి భూములు అగ్రవర్ణాలు, భూస్వాముల వద్ద ఉన్న వాటి వివరాలు తెలియజేయాలని ఆర్టీఐ చట్టం ద్వారా కోరారు. కార్యక్రమంలో ఏపీ దళిత వేదిక గౌరవ అధ్యక్షుడు పాలెం నారాయణ, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్‌కుమార్, ఉపాధ్యక్షులు లక్ష్మినరసింహ, మండల కన్వీనర్ చలపతి, కో-కన్వీనర్ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

రాయచోటి అర్బన్ : అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం త్వరగా పరిష్కరించాలని సీఐటీయూ, ఏఐటీయూసీల జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎ.రామాంజులు, సాంబశివ, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్‌ల నేతలు భాగ్యలక్ష్మి, మస్రూన్‌బీలు అన్నారు. సోమవారం అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు రాయచోటి ఆర్డీఓ కార్యాలయం వద్ద బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కన్నా వెయ్యి రూపాయలు ఎక్కువగా జీతం అందిస్తామన్న హామీని వెంటనే నిలబెట్టుకోవాలన్నారు. అంగన్‌వాడీల వేతానలు రూ.26 వేలకు పెంచాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్‌గా రూ. 5లక్షలు ఇవ్వాలని, గ్రాట్యుటీతోపాటు సంక్షేమ పథకాలను అంగన్‌వాడీలకు వర్తింపజేయాలంటూ డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల డిమాండ్లకు అన్ని పార్టీలు, యూనియన్‌లు, లబ్ధిదారులు పెద్ద ఎత్తున మద్దతునిస్తున్నారన్నారు. పాలకులు వెంటనే స్పందించి అంగన్‌వాడీల సమస్యలను సత్వరమే పరిష్కరించాలంటూ కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేత మన్సూర్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు ఓబులమ్మ, ఏ.వి.రమణలు, యూనియన్ నేతలు ఫయాజ్, మాధవయ్య, బంగారు పాప, సుకుమారి, ఖాజాబి, సిద్దమ్మ, నాగమణి, అరుణ, ప్రభావతి, నాగరాజమ్మ, లక్ష్మిదేవమ్మ, కవిత, శంకరమ్మలతోపాటు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.